# అమ్మకి పాఠం

## మౌనప్రియ



వాడు మనకి ఒక్కగానొక్క కొడుకు. ఇద్దరాడ పిల్లల తరువాత కొడుకు కావాలి కావాలి అని తపించి కన్నాను మీకు గుర్తులేదా!"

"వాడు పుట్టగానే నేనంత సంభరపడ్డానో ఎన్ని సంభరాలు జరిపానో. వాడి బారసాల దగ్గర్నుండి ఇంజనీరింగ్ పాసయ్యే దాకా అన్ని ఫంక్షన్స్‌ని ఒక పండుగలా చేశాను. వాడు అమ్మా! నాకిది కావాలి అని అడిగీ అడగక ముందే వాడి ముందుంచే దాన్ని వాడు ఒక్కక్షణం కనపడక పోతే విలవిల్లాడి పోయేదాన్ని. వాడికి జ్వరం వస్తే నేను అల్లాడిపోయేదాన్ని. వాడి పరీక్షలంటే నేను నిద్రాహారాలు లేకుండా వాడి ఎదుటే కూర్చునే దాన్ని. నడిస్తే కందిపోతాడని స్కూలుకి నడిపించకుండా దగ్గరయినా సరే ఎత్తుకునే తీసుకెళ్లేదాన్ని, కొడుకు పెద్దాడవుతున్నా ఎత్తుకు తిరుగుతున్నావేంటమ్మా అంటే నా కొడుకు నా యిష్టం మీకెందుకు అనేదాన్ని. మరి అంత వల్ల మాలిన ప్రేమ తగదమ్మా అని వాళ్ళన్న మాటలు నాకప్పుడు అర్థం కాలేదు. కాకపోతే అమ్మ నామీదే ప్రాణాలు పెట్టుకుంది. నేను దూరంగా వెళితే తను బ్రతుకుతుందా! అన్న ఆలోచన ఉందా వాడికి అమెరికా వెళతాడంట అమెరికా, వెళ్ళమనండి వాడు అమెరికా వెళ్ళి సంపాదించుకొస్తేగాని మనం బ్రతకలేని స్థితిలో ఉన్నాం కదా! ఇక్కడ మీరు పగలనకా రాత్రనకా కష్టపడి కూడబెట్టిన కోట్ల రూపాయల ఆస్తులు ఏ గవర్నమెంట్ మోహానో

ఏడిస్తాం. అమ్మగారికి కష్టమొచ్చినట్టు ఊరుకోమనండి మామయ్యగారూ" అంటూ భర్తకి రెండు చేతులూ జోడించింది.

"శారదా..." భర్త ఎంత ఓదార్చుతున్నా వినకుండా దిండులో తలపెట్టుకుని ఏడ్చేసింది.

\+ + +

అమ్మమ్మా "హాయ్" అంటూ విశాలదా ఒళ్లోకి దూరిపోయింది ప్రణతి.

"ప్రణు.... బంగారం స్కూల్ లేదా తల్లీ. యిలా వచ్చావు" మనవరాల్ని ప్రేమగా అక్కున చేర్చుకుంది. ప్రణతి పెద్ద కూతురు నిశ్చల కూతురు.

"ఉంది అమ్మమ్మా! తాతయ్యే తీసుకొచ్చారు. నాకు స్కూలుంది తాతయ్యా అంటే నువ్వు చదివే ఎల్.కె.జికి నీకు రాబోయే కలక్టర్ ఉద్యోగం ఆగిపోదులే రా అన్నారు అమ్మమ్మా" అంది ప్రణతి.

"అంటారు తల్లి అంటారు. ఎవరి విషయాలు వారివని ఊర్కోరు. మధ్యలో నేనున్నానని దూరతారు కూరల్లో కరివేపాకులా" అంది అక్కసుగా భర్తని.

"అమ్మమ్మా నువ్వు భోజనం చెయ్యటం లేదంటగా?"

"ఎవరన్నారు తల్లీ?"

"తాతయ్య అమ్మతో అంటుంటే విన్నాను. ఎందుకమ్మమ్మా, విస్సుమామ అమెరికా వెళుతున్నందుకా" అంది.

"నా తల్లే నా బాధ నీకయినా అర్థమయింది" అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది.

"అమెరికా వెళితే అంత బాధగా ఉంటుందా?" అమ్మమ్మా.

"అవును తల్లి ఇష్టమయిన వాళ్ళు దూరమయితే భరించడం చాలా కష్టం. దానికన్నా చావడమే మేలు. నాకు మీ మామయ్య అంటే ప్రాణం. వాడేమో అమెరికా వెళతానంటున్నాడు. వాడు గనుక అమెరికా వెళ్ళాడో నేనిక్కడ ప్రాణాలతో ఉండను చచ్చిపోతా" అంది ఏడుస్తూ!

"అమ్మమ్మా అమెరికాకి వెళ్ళొద్దు నాన్నా అని మా నాన్నమ్మ మాడాడీ దగ్గర ఏడిస్తే, ఏడ్చి మీ కొడుకుని ఎందుకూ పనికిరాని అప్రయోజకుడిని చెయ్యాలనుకుంటున్నారా!, అన్నావుగా అమ్మమ్మా. అంటే డాడీ వెళితే తప్పు లేదు. మామయ్య వెళితే తప్పా."

"పాపం నాన్నమ్మ డాడీ వెళ్ళిపోయాకా ఎలా ఏడ్చిందో తెలుసా? ఎందుకు నాన్నమ్మా ఏడుస్తున్నావు అంటే మీ నాన్నను

చూడాలనుందమ్మా అనేది. డాడీ కోసం కలవరించే చచ్చిపోయింది" ఆ పసిదాని కంట్లో చిన్న కన్నీటి పొర కదలాడింది.

విశారదని చెంపమీద చెళ్ళున కొట్టినట్లనిపించింది.

"ఏయ్. ప్రణు నిజం చెప్పు ఇలా మాట్లాడమని ఎవరన్నారే నీతో మీ తాతయ్యా" అంది.

"కాదు అమ్మమ్మా విసు మామ" అంది.

"విసు అన్నాడా?" అనే లోపే విశాల్ ఆమె ఎదురుగా వచ్చాడు.

"అమ్మా నీ కొడుకు నీకు దూరంగా వెళుతున్నాడు అన్న ఊహే భరించలేక అన్నం నీళ్ళు మానేసి ఏడుస్తూ కూర్చున్నావే! పాపం ప్రణుతి నాన్నమ్మ ఎంత బాధ పడుంటుంది. నీ కూతురు అమెరికా వెళ్ళాలి అన్న ఉద్దేశంతో బావగారికి యిష్టం లేకపోయినా అక్కా, నువ్వు బలవంతంగా ఆయన్ని అమెరికా పంపించారు. పాపం అత్తయ్యగారు కొడుకు మీద దిగులుతో మంచం మీద పడ్డారు. అప్పుడు కూడా మీరు ఆయనకి కబురు చెయ్యలేదు. నాన్న చేస్తానంటే ఒప్పుకోలేదు. కనీసం అప్పుడొచ్చినా బావగారు తల్లిని చివరిసారిగా చూసుకునే వారు. నువ్వు రాను పోను చార్జీలు చూసుకున్నావు కాని మమతాను రాగాలకు వెలకట్టలేకపోయావు. కనీసం ఆవిడ చనిపోయాకయినా ఆయన వచ్చేదాకా ఆవిడ శవాన్ని ఉంచలేక పోయావు కొడుకు ఉండి కూడా అనాధ శవంలా ఆవిడ్ని తగుల బెట్టించావు. ఉన్న ఒక కొడుకునీ తన తల్లికి ఆఖరు చూపయినా దక్కకుండా చేశావు.

ఏమ్మా! అత్తయ్య బావగార్ని నువ్వు నన్ను పెంచినట్టు పెంచలేదా? డాడీ సంపాదించు కొస్తుంటే నువ్వు నన్ను ఏ కష్టం లేకుండా పెంచావు. నువ్వు కష్టపడి చెమటోడ్చి సంపాదించి నన్ను పెంచలేదే? కాని అత్తయ్యగారు అలా కాదమ్మా పెళ్ళయిన ఏడాదికే భర్త పోతే కూలీనాలి చేసి ఎన్నో కష్టాలను అనుభవించి రాత్రనక పగలనక శ్రమ చేసి కాస్తో కూస్తో కూడ బెట్టి ఉన్న ఒక్కగానొక్క కొడుకుని చదివించి ప్రయోజకుడ్ని చేసి పెళ్ళి చేసింది.

నీ కూతురు ఆవిడెంత బాగా చూసుకున్నా అర్థం చేసుకోకుండా! నేనక్కడ ఉండలేను అని ఏడిస్తే... నువ్వేమో మాస్టర్ ప్లాన్ వేసి ఆవిడ నుండి కొడుకుని దూరం చేశావు.

ఏమ్మా! నీకు నీ పిల్లలు మాత్రమే ముఖ్యమా! వేరే పిల్లలు తల్లిదండ్రులు మాత్రం నీలా కాదా. రేపు నాకు పెళ్ళవుతుంది. అప్పుడు నీకు ఓ కోడలొస్తుంది. తను నన్ను నీనుండి దూరం చేస్తే ఏం చేస్తావు? అందుకే నేనే అంతకన్నా ముందే నీకు దూరం అవ్వాలనుకుంటున్నా! నేను చేసేది తప్పా చెప్పమ్మా. చిన్నప్పట్నుండి నాకు అన్నిటికీ నువ్వే ఆదర్శం. ఈ విషయంలో కూడా నిన్నే నే ఆదర్శంగా తీసుకున్నా చెప్పమ్మా నేచేసింది తప్పా" మరలా రెట్టించి అడిగాడు విశాల్ తల్లిని.

ఒక్కసారిగా తను చేసిన తప్పులన్నీ సినిమా రీళ్ళులా కనపడ్డాయి విశారద కళ్ళకి. అంతే భోరున ఏడుస్తూ "లేదు బాబు లేదు. ఎంతసేపూ నా కూతురు గురించి ఆలోచించాను గాని నాలాంటి మరో తల్లి బాధపడుతుందని ఆలోచించలేదు. చిన్నవాడి వయినా నా కళ్ళు తెరిపించావు" అంటు బావురుమంది.

"అమ్మా ఏడవకమ్మా! నువ్వేడిస్తే నే తట్టుకోగలనా ప్లీజ్ ఏడవకమ్మా" అన్నాడు తల్లి కన్నీళ్ళు తుడుస్తూ!

"ఏడవను బాబు ఏడవను. నవ్వుతూ నిన్ను అమెరికా పంపిస్తా" అంది మోహం తుడుచుకుంటూ.

"అమెరికా ఎవరు వెళ్ళేది?" అన్నాడు శాంతారామ్.

"ఇంకెవరండీ మన విశాలే."

"భలేదానివి! నువ్వు వాడిని విడిచి నువ్వుంటావేమో గాని నిన్ను విడిచి వాడుండలేడు. అమెరికా లేదు గిమెరికా లేదు" అన్నాడు నవ్వుతూ.

"మరి ఇన్ని రోజులు అమెరికా వెళతానన్నది."

"అదా! అదంతా డ్రామా. ఎదుటి వాళ్ళకి దెబ్బ తగిలితే మనం ఆనందిస్తాం. ఆ దెబ్బ మనకి తగిలితే దాని నొప్పి ఎలా ఉంటుందో మనకి తెలియాలిగా. అందుకే మన జూనియర్ ఈ డ్రామా ప్లే చేశాడు ఎలా ఉంది?" అన్నాడు భార్య వంక చూస్తూ!

"నిజంగా విశాల్‌ది చాలా విశాలమయిన హృదయం. అత్తయ్య గారు లేకపోతే వేరు కాపురం పెడదామంటున్న వాళ్ళ అక్క మనసు మార్చి మా అమ్మా నాన్నలతో కలిసిపోయేట్టు చేస్తాడా" అన్నాడు చిన్నల్లుడు రమాకాంత్.

"మీరెప్పుడొచ్చారు బాబూ" అంది విశారదా చిన్నల్లుడుని చిన్న కూతురిని చూస్తూ.

"నాన్న ఫోన్ చేశారమ్మా వచ్చాం. నిజంగా విసు చాలా ఎదిగిపోయాడు. అక్కా మీ అత్తయ్య వాళ్ళ నుండి బావగార్ని వేరు చెయ్యాలనుకుంటున్నావు. రేపు నా భార్య వచ్చి నన్ను అమ్మవాళ్ళ నుండి దూరం చేస్తే తట్టుకోగలవా అన్నాడు అంతే నేను నా అభిప్రాయాన్ని మార్చుకున్నా మా అత్త మామలతో కలిసిపోయా! వాడు చిన్నవాడు చిన్నవాడు అనుకున్నా! మనసులో మనందరికన్నా పెద్దవాడమ్మా వాడు" అంది తమ్ముడ్ని ప్రేమగా దగ్గరికి తీసుకుంటూ సువర్చల.

"గర్వపడుతున్నానమ్మా యిలాంటి బంగారాన్ని కన్నందుకు. అమ్మా! నువ్వు చేసింది తప్పు అని నన్ను ద్వేషించకుండా నా తప్పుని చూపించి సరి దిద్దుకొమ్మని నాకో అవకాశాన్ని యిచ్చాడు" అంటూ కొడుకుని గుండెలకు హత్తుకుంది విశారద.

"ఇదన్యాయం. వాడి ప్లాన్‌లో నాకు సగ భాగముంది నన్ను హత్తుకో అన్నాడు" శాంతారామ్.

అతనలా అనగానే అందరూ ఘొల్లున నవ్వారు.

❀

